
# ఆర్టీఐ కమిషనర్‌గా
# పీవీ శ్రీనివాస్

**❑ మరో ముగ్గురు కమిషనర్‌లను నియమించిన రాష్ట్ర ప్రభుత్వం**



**తుమ్మలపల్లి ప్రసాద్ / హైదరాబాద్ మే 12 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కమీషనర్ లను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నియమించింది. పీవీ శ్రీనివాసరావు, మొహసీనా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డి లను ఆర్టీఐ కమిషనర్లగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నలుగురి పేర్లను ప్రతిపాదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఫైల్ ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కు ఇటీవల పంపగా, తాజాగా గవర్నర్ ఆమోదం తెలపడంతో వారి నియామకంపై రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది

**పీవీ శ్రీనివాసరావు ప్రస్థానం:**
కాగా ఆర్టీఐ కమిషనర్ గా నియమించబడిన వారిలో పంద్రంగి వెంకట శ్రీనివాసరావు (పీవీ శ్రీనివాస్) ఖమ్మం నగరానికి చెందిన వారు. బాల్యం, ప్రాధమిక విద్యాభ్యాసం మొత్తం ఖమ్మం నగరంలోనే జరిగింది. ఖమ్మం శాంతి నగర్ హైస్కూల్ లో పదవ తరగతి వరకు చదువుకున్నాడు. సిద్దారెడ్డి కాలేజీలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేశారు. తరువాత న్యాయ విద్యను మధ్యలో ఆపేసి పిడి ఎస్ యు విద్యార్థి ఉద్యమంలో పూర్తి స్థాయి నాయకుడిగా పనిచేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధానకార్యదర్శి గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గా పనిచేశారు. ఆ తర్వాత టీవీ 9 చానల్ లో తన జర్నలిజం ప్రస్థానాన్ని ప్రారంభించి, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఆ తర్వాత టి న్యూస్ చానల్ కి ఇన్ పుట్ ఎడిటర్ గా చాలా కాలం పనిచేశారు. ఆ సమయంలో టిఆర్ఎస్ పార్టీ తరపున ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ కోసం ప్రయత్నించారు. ఆ టికెట్ కెసిఆర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కెటాయించడంతో అప్పుడు కెసిఆర్ కు దూరం అయిన పీవీ బిగ్ టీవీ చానెల్ లో సీఈవో గా బాధ్యతలు చేపట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి విస్తృతంగా కృషి చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తనకు ఉన్న జర్నలిజం అనుభవంతో ప్రెస్ అకాడమీ చైర్మన్ నామినేటెడ్ పదవి వస్తుందని అందరూ అనుకున్నారు. ఆ పదవిని శ్రీనివాసరెడ్డి చేపట్టడంతో ప్రస్తుతం పీవీ ని ఆర్టీఐ కమిషనర్ గా నియమించారు. పీవీ తన ప్రస్థానంలో మొదటి ప్రభుత్వ పదవిని చేపట్టినా తనకు ఉన్న టాలెంట్ తో భవిష్యత్తులో మంచి ఉన్నత పదవులను చేపట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయని తన అభిమానులు అంటున్నారు.




# నవభూమి
## జిల్లా అనుబంధం
13 మే,2025 మంగళవారం పేజీలు:6
www.epaper.navabhoomi.in


# నేరస్తులకు శిక్ష పడే విధంగా
# కృషి చేయాలి

**❑ ఎస్పీ రోహిత్ రాజు**



**కొత్తగూడెం మే 12 నవభూమి ప్రతినిధి:** ఎస్పీ రోహిత్ రాజు జిల్లా కార్యాలయంలో పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.రాబోయే వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లాలో ఇన్స్పెక్టర్స్ పాల్గొన్నారు

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా
# రిటైనింగ్ వాల్ నిర్మాణం

- ❑ మున్నేరు నదీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం
- ❑ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ❑ సుమారు 676 కోట్లతో వేగంగా జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు
- ❑ మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి పొంగులేటి

2





**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 12:** మున్నేరు నదీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఉదయం మంత్రి, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా మున్నేరు నదీ పరివాహకంలోని వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని, దీనిని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంకల్పించిందని అన్నారు. పేదలు, సామాన్య ప్రజలు మున్నేరు నదికి ఇరువైపులా జీవిస్తున్నారని, వరదల కారణంగా వారి కష్టం వృధా అవుతుందని, గత ప్రభుత్వ పెద్దలు కేవలం జీఓ జారీ చేసి చేతులు దులుపుకుంటే, ప్రజా ప్రభుత్వం సీఎం ఆదేశాల ప్రకారం స్థానికంగా వచ్చే వరదను కూడా అంచనా వేస్తూ నదికి ఇరువైపులా 17 కిలో మీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని అన్నారు

# రెవెన్యూ సదస్సులను
# పరిశీలించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్





**కొత్తగూడెం మే 12 నవభూమి ప్రతినిధి:** సుజాతనగర్ మండలం లక్ష్మీదేవిపల్లి, మంగపేట గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ భూ సమస్యలపై వస్తున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సేవలు మరువలేనివి

## కాంగ్రెస్ నాయకులు అలవాల జనార్దన్ రావు



**చింతకాని, నవభూమి, మే 12:** డిప్యూటీ సీఎం రాష్ట్ర ఆర్థిక విద్యుత్ ప్రణాళికా శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సేవలు మరువలేనివని కాంగ్రెస్ నాయకులు అలవాల జనార్దన్ రావు కొనియాడారు. సోమవారం పందిళ్ళపల్లి గ్రామంలో లబ్ధిదారులైన బూసి నాగేశ్వరరావుకు 45 వేల రూపాయలు, సింగారపు నరసింహారావుకు 45 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అలవాల జనార్దన్ రావు మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం ట్లేదు సిఫార్సు చేసి అందిస్తున్న మల్లు భట్టి విక్రమార్క పేదల పక్షపాతి అని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందించిన ఆర్థిక సహాయాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులు ఇనుకుళ్ల నాగ సురారెడ్డి, చల్ల బద్రారెడ్డి, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# రైలు నుండి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి



**ఎర్రుపాలెం, నవభూమి,మే 12 :** రైలు నుండి జారిపడిగుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. ఉదయం10.45 గంటలకు ముందు ఎర్రుపాలెం -గంగినేని రైల్వే స్టేషన్ల మధ్యన కేయం నెంబర్ 548/2-4 వద్ద గుర్తు తెలియని ఖమ్మం వైపు నుండి విజయవాడ వైపు వెళ్ళు రైలు బండిలో ప్రయాణం చేయుచు సుమారు 45 సంవత్సరముల గలవ్యక్తి ప్రమాదవశాత్తు రైలు బండి నుండి జారిపడి మృతి చెందడు.మృతుని వద్ద తన అడ్రస్ కు సంబంధించి ఎలాంటి ఆధారములు లభించలేదు.మృతుడు ఖమ్మం నుండి విజయవాడకు రైల్వే ప్రయాణపు జనరల్ టికెట్ కలిగి ఉన్నాడు.మృతుని ఎత్తు5.5, నలుపు చాయ,కోల ముఖము,నల్లని వెంట్రుకలు,మధ్యస్థదేహము,కుడి చాతి పై ఒక పుట్టుమచ్చ ఉంది.మృతుని శరీరంపై నలుపు,తెలుపుగళ్ళ నిండుచేతుల షర్టు, బ్లాక్ పాయింటు,బ్లాక్ బనీను ధరించి ఉన్నాడు.ఇట్టి మృతదేహమును ఖమ్మం మార్చురీ రూమ్ కు తరలించారు.ఖమ్మం రైల్వే సబ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు. మృతున్ని ఎవరైనా గుర్తించినచో ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సమాచారంఅందించాలని రైల్వే ఎస్సై తెలిపారు.
1) 8712658589 2) 9848114202

# నర్సుల సేవలు అమోఘమైనవి: డాక్టర్ రవి కుమార్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 12:** నర్సెస్ ఇంటర్నేషనల్ డే ఎందువలనంటే ఫ్లోరెన్స్ నైటిగల్ బర్త్డే సందర్భంగా డాక్టర్ రవికుమార్ నీలోఫర్ హాస్పిటల్ సూపరిండెంట్ నర్సెస్ చేస్తున్న సేవ గురించి కొనియాడారు డాక్టర్ లేని హాస్పటల్ ఉంటదేమో కాని నర్సింగ్ హోమ్, ఆస్పత్రి గాని, నర్సెస్ లేకుండా ఉండదు ఎవరైనా హాస్పిటల్లో మెడికల్ పర్సన్ ఉన్నారు అంటే అది కేవలం నర్స్ మాత్రమే అని నీలాఫర్ ఆసుపత్రి సూపరింటెంట్ రవికుమార్ చెప్పారు

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం







**(1వ పేజీ తరువాయి)** రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఉన్న చిన్న, చిన్న అడ్డంకులను కలెక్టర్ ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం పగలు, రాత్రి కష్టపడి పరిష్కరిస్తున్నారని తెలిపారు. మున్నేరు నదీ పరివాహక కుటుంబాలకు భవిష్యత్తు లో ఎటువంటి ఇబ్బంది కలుగవద్దని ప్రభుత్వ ఉద్దేశమని, శాశ్వత పరిష్కారం కోసం సుమారు 676 కోట్లతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. 4155 మీటర్ల ఎర్త్ వర్క్, 3495 మీటర్ల సిమెంట్ కాంక్రీట్ పనులు ఇప్పటివరకు పూర్తయ్యాయన్నారు. మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణంలో భూములు కోల్పోయే వారిని ఇబ్బంది పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదని, నిర్వాసితులైన నిరుపేదలకు ఎక్కడ ఇబ్బంది, నష్టం రాకుండా రివర్ ఫ్రంట్ లోనే పోలేపల్లి వద్ద అద్భుతమైన కాలనీ ఏర్పాటు చేసి ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. రిటైనింగ్ వాల్ కు బయటి వైపు ఇరువైపులా డ్రైయిన్, బీటీ రోడ్డు ఏర్పాటుకు ప్రణాళిక తయారు చేసినట్లు తెలిపారు. దశాబ్దాల కాలంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు రక్షణ కల్పించే విధంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. అనంతరం మంత్రి జలగం నగర్, నాయుడుపేట వద్ద తీగలవంతెన పనుల పురోగతిని పరిశీలించారు. పనులు నాణ్యతతో, అగ్రిమెంట్ తేదీలోగా పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించాలి
- నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్



**ములకలపల్లి మే 12 నవభూమి:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 20 న జరిగే దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి అని పిలుపునిస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, పెట్టుబడి దారి అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. 29 కార్మిక చట్టాలను హక్కులను కాలరాస్తు కార్మిక వర్గ ఐక్యత ను దెబ్బ తీసే విధంగా వ్యవహరిస్తుందని కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి అమలు చేసేందుకు కుట్ర పన్నిందని నాలుగు లేబర్ కోడ్ వల్ల కార్మికుల శ్రమ దోపిడి, 8 గంటల పని విధానం రద్దు కై కుట్ర మానుకోవాలి డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల పరిరక్షణకు దేశ కార్మిక వర్గం నాలుగు లేబర్ కోడ్ లు ఉపసంహరించుకునేవరకు కేంద్ర ప్రభుత్వం పై పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాని వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించి గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పని విస్తరించేందుకు నిధులు కేటాయించి బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ కమిషన్ నివేదిక ప్రకారం గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, పోడియం వెంకటేశ్వర్లు, గౌరీ నాగేశ్వరరావు, మాలోతు రావూజా, నిమ్మల మధు, పాయం అమల, బైరు ప్రసాద్, గోపాగాని లక్ష్మీనరసయ్య, సోయం కృష్ణ, పద్దం తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో అనధికార చిట్స్ నిర్వహిస్తున్న వ్యాపారుల ఇండ్లలో పోలీసుల సోదాలు

- వ్యాపారుల నుండి 120 ఖాళీ బ్యాంక్ చెక్స్, 570 ప్రాంసరీ నోట్లు, 38 బాండ్లు స్వాధీనం
- ఆరుగురిపై కేసు నమోదు
- ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి

**ఖమ్మం, క్రైం, నవభూమి, మే 12 :** నిబంధనలకు విరుద్ధంగా చిటీలు, ఫైనాన్స్, గిరిగిరి వ్యాపారం నిర్వహిస్తున్న పలువురి ఇండ్లలో సోమవారం పోలీసులు సోదాలు నిర్వహించారని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలో నిబంధనలు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రవేటు చిట్స్, అధిక వడ్డీలతో ప్రజలను పీడిస్తున్న ఫైనాన్స్/ గిరిగిరి వ్యాపారుల ఇండ్లలో ఏకకాలంలో 11 చోట్ల దాడులు నిర్వహించి



తనిఖీలు చేసినట్లు తెలిపారు లక్షల విలువ చేసే 120 ఖాళీ బ్యాంక్ చెక్స్, 570 ప్రాంసరీ నోట్లు, 38 బాండ్లు లభ్యమయ్యాయినట్లు తెలిపారు. చిట్ నిర్వాహకులు తమ కస్టమర్ల నుండి సేకరించిన డబ్బును చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేయడం, దౌర్జన్యాలు, దాడులు చేయడం వంటి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో నగరంలో అక్రమంగా నిర్వహిస్తున్న చిట్స్, ఫైనాన్స్ వ్యాపారుల ఇండ్లలో తనిఖీ చేసి అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించిన ఆరుగురి పై కేసులు నమోదు చేయడం జరిగిందని ఏసీపీ తెలిపారు. అధిక వడ్డీ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు

# 14న ఎర్రుపాలెం మండలంలో భట్టి విక్రమార్క పర్యటన



**ఎర్రుపాలెం, నవభూమి, మే12:** ఈనెల 14వ తేదీ బుధవారం ఎర్రుపాలెం మండలంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటించనున్నారని మండల కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమంలో అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు.14 వ తేది ఉదయం 10:30 గంటలకు మండలకేంద్రం ఎర్రుపాలెంలో 22 కోట్ల రూపాయలతో 50 పడకల హాస్పటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.ఉదయం 11:30 గంటలకు కండ్రిక గ్రామం నుండి పెద్ద గోపవరం గ్రామం వరకు 2 కోట్ల 62 లక్షలు రూపాయలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12:15 గంటలకు బనిగండ్ల పాడు గ్రామం నుండి బంజరగ్రామం వరకు 5 కోట్ల74 లక్షలతో బీటీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరగనున్నదని అన్నారు.మండల అధికారులు,మీడియా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ శాఖల అధ్యక్షులు,అన్ని క్లస్టర్ ఇన్చార్జిలు, అనుబంధ సంఘాలు అధ్యక్షులు,యువ జన కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,అభిమానులు సకాలంలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జారె





**దమ్మపేట మే 12 నవభూమి:** దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం పర్యటించారు. నల్లివారిగూడెం గ్రామంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వెంకన్న, వసంతరావు లను పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన తాళ్ల శంకర్ కుమారుని పార్థివదేహాన్ని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మందలపల్లి సెంటర్ నుంచి దమ్మపేట శివారు నెమలిపేట వరకు జరుగుతున్న సెంటర్ లైటింగ్ పనులను పరిశీలించారు

# వైద్య రంగంలో నర్స్ వృత్తికి ప్రాధాన్యత

## బీజేపీ ఓబీసీ మోర్చా నేత మహేష్ యాదవ్

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 12:** వైద్యరంగంలో నర్స్ వృత్తి ఎంతో ప్రాధాన్యత కలిగినదని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోయిని మహేష్ యాదవ్ అన్నారు. హఫీజ్ పేట డివిజన్ పరిధిలోని అర్బన్ హెల్త్ సెంటర్ లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ సందర్భంగా బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ మైనార్టీ మోర్చా నాయకుడు ఎండీ సలీం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు మహేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్లు, నర్సులను సత్కరించారు. నర్సులు అంకిత భావంతో, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రోగులకు వైద్య సేవలు అందిస్తారని మహేష్ యాదవ్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, వైద్య సిబ్బంది, బీజేపీ జిల్లా నాయకులు బాబు రెడ్డి, పవన్, దేవేందర్ దాస్, రాజ్ దీప్, తదితరులు పాల్గొన్నారు

# అన్నపురెడ్డిపల్లి ఆలయ అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం





**అన్నపురెడ్డిపల్లి మే 12 నవభూమి:** వాగ్గేయకారుడు, పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల జయంతిని అన్నపురెడ్డిపల్లి లోని అతి పురాతనమైన కాకతీయుల కాలం నాటి శ్రీ బాలాజీ వెంకటేశ్వర దేవస్థానం నందు అన్నమాచార్య విగ్రహంకు జయంతి వేడుకలు నిర్వహించని ఆలయ అధికారులపై చర్యలు తీసుకోవాలని, భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న ఆలయ ఈవో, సిబ్బంది తీరుపై భక్తులు తీవ్ర అసంతృప్తితో అసహనం వ్యక్తం చేస్తున్నారు. అన్నమాచార్య జయంతి కూడా గుర్తు కూడా లేదు అని ఆలయ నిర్వహణ ఏ రకంగా ఉన్నదో ఆలయ అధికారులు తీరిపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ నిర్వహణ ఏరకంగా ఉందో ఇంత పెద్ద మహా భక్తుడి జయంతిని నిర్వహించని ఆలయ అధికారులు తీరుపై భక్తులు అసహనంతో ఆరోపిస్తున్నారు. ఆలయ అధికారుల ఆలయ విధి నిర్వహణలో ఎంత పెద్ద శ్రద్ధగా పనిచేస్తున్నారు ఈ తీరుతో బహిర్గతం అవుతుందని గ్రామస్తులు ఆక్షేపిస్తున్నారు. వాగ్గేయకారుడు, పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల జయంతిని ఆనాడు శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం పునర్నిర్మాణ వ్యవస్థాపకులు, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపకులు నిలువెత్తు విగ్రహం మారగాని శ్రీనివాసరావు అధ్యక్షతన నూతన విగ్రహ ఏర్పాటు చేసి ఆవిష్కరణ జరిగిన రెండు సంవత్సరాలు తన సమక్షంలో వేడుకలు ఘనంగా నిర్వహించారుమే 12 న అన్నమాచార్య విగ్రహానికి జయంతి నిర్వహించకపోవడంపై శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో విగ్రహాన్ని చూసిన భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ ఈవో ప్రవర్తనపై పలువురు ప్రముఖులు, భక్త జనం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇన్చార్జి ఈవోగా విధులు కొనసాగిస్తున్న పాకాల వెంకటరమణ ఆలయ సిబ్బంది ప్రవర్తనతో భక్తులకు తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. గతంలో అన్నమాచార్య విగ్రహన్ని ఏర్పాటు తో ఆలయ ప్రాంగణంలో కొత్త శోభ సంతరించుకుంది. వేదపండితులు అభిషేకం చేసి ఘనంగా ప్రారంభించారుఅన్నమాచార్య నగర సంకీర్తనతో మార్మోగిన ఆలయ ప్రాంగణం ఆనాడు ఈనాడు బోసి పోయింది అని ప్రజలు గుసగుసలు వినిపిస్తున్నాయి. సర్వజీవులలో సర్వాత్మలకు ఆత్మ అయిన శ్రీహరిని చూస్తూ, తత్ఫలితంగా సమస్తాన్నీ ఆ భగవంతుని సంబంధంలోనే చూసేవాడు, సమస్తం ఆ దేవదేవునిలోనే నిత్యవిలసితమై ఉన్నదని ఎరిగి ఉండేవాడే భాగవతోత్తముడు ఈ నిర్వచనానికి నిలువెత్తు నిదర్శనం మన భక్త కవితా పితామహుడు అన్నమయ్యవారి తల్లిదండ్రులు శ్రీమాన్ నారాయణసూరి, లక్కమాంబ వైశాఖ పూర్ణిమనాడు జన్మించిన అన్నమయ్య 95 సంవత్సరాలు శ్రీవేంకటేశ్వరుని సంగీతమయ ఆరాధనలో తన్మయులై జీవించారు. భగవత్ప్రేరణచే వైష్ణవ సంప్రదాయాన్ని స్వీకరించి పద కవితా పితామహుని గా ప్రసిద్ధి చెందారు. సుమారు 32,000 కీర్తనలు శ్రీవేంకటేశ్వరుని ప్రీత్యర్థం పాడిన మహోన్నత ధన్యజీవి మన అన్నమయ్యశ్రీమహావిష్ణువు నందక'మనే ఖడ్గం అంశతో జన్మించిన అన్నమాచార్యులు భగవదాజ్ఞపైనే రోజుకొక కీర్తన రాసే సంకల్పంతో ముందుకు సాగిస్వామి దివ్యానుగ్రహానికి పాత్రులయ్యారు భగవత్కీర్తనతో పరవశించే తన నాలుక ఇతరులను కీర్తించదని నిక్కచ్చిగా పలికిన కారణంగా ఆయన ఆనాటి రాజు క్రోధానికి గురైకారాగారానికి కూడ వెళ్ళారు. కానీ, శ్రీవేంకటేశ్వరుని కీర్తనా మహిమతో ఆయన చేతులకు వేసిన గొలుసులు వాటంతటవే తొలగి కింద పడ్డాయి. అదివో అల్లదివో శ్రీహరి వాసము అంటూ ప్రారంభమైన శ్రీఅన్నమయ్య అద్భుత కీర్తనాఝరి నిరంతరం స్వామివారి సమస్త కల్యాణ గుణాలను, పండుగలను, విలాసాలను, లీలలను, భక్తరక్షణ కార్యాలను ఆద్యంతం అభివర్ణిస్తుంటే, అందరం అలా మైమరిచి, పులకితులం కావాల్సిందే. వారి కీర్తనలలో సుమారు 12,000 మాత్రమే లభ్యమవుతున్నాయి. శ్రీఅన్నమాచార్యులు జన్మించిన ఊరు కడప జిల్లా రాజంపేట తాలూకాలోని తాళ్ళపాక. ఆ ఊరే ఆయనకు ఇంటిపేరు అయిందితిమ్మక్క, అక్కలమ్మ ఆయన సతీమణులు. అన్నమయ్య వంశీకులుకూడ మంచి కవులు'చందమామ రావో జాబిల్లి రావో' అని ఆయన రాసిన పాటను ప్రతీ ఇంట శాశ్వతంగా ప్రేమతో తల్లులు పాడుకుంటారుబ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే, పొడగంటిమయ్యా మిమ్ము పురుషోత్తమా', బ్రహ్మ కడిగిన పాదము కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు ముద్దుగారే యశోద ఏమొకో చిగురుటధరమున వంటి ఎన్నెన్నో భక్తి కీర్తనలు తిరుమల కొండలలో, భక్తుల గుండెల్లో నిరంతరం మారుమోగుతూనే ఉంటాయి సంకీర్తనలద్వారా శ్రీవేంకటేశ్వరుని నిత్యం ఆరాధించే సంప్రదాయాన్ని అన్నమయ్య తన తర్వాత తన పుత్రుడైన పెదతిరుమలయ్యకు అందించారువారే తన తండ్రి కీర్తనలను రాగి ఫలకాలపై రాయించి ఉంచడంతో నేటికి అవి మనకు భాగ్యవశాత్తుగా లభిస్తున్నాయి.

# మే 20న సార్వత్రిక సమ్మె

## ■ సిఐటియు ఆధ్వర్యంలో బిటిపిఎస్ సిఈ బిచ్చన్నకు సమ్మె నోటీసు



**మణుగూరు మే 12 నవభూమి ప్రతినిధి:** కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్ ల రద్దు కు వ్యతిరేకంగా మే 20న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బిటిపిఎస్ సిఈ బిచ్చన్నకు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా కార్మిక,రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆయన ఆరోపించారు. సామాన్యులపై భారాలు మోపుతూ కార్పొరేట్ సంస్థలకు స్వదేశీ, విదేశీ సంపన్నులకు లక్షల కోట్ల రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై భారాలు మోపుతుందని మండిపడ్డారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా కేంద్ర ప్రభుత్వం పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్ తదితర నిత్యవసర సరుకుల ధరలను పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా విదేశీ కార్పొరేట్లకు కట్టబెడుతుందని ఆయన అన్నారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ వంటి కనీస సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైనది ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తున్న కార్మిక, ఉద్యోగ ప్రజాసంఘాలపై ఉక్కు పాదం మోపుతుందని ఆయన మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్లో సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టి, సామాన్యులపై భారాలు విధిస్తూ కార్పొరేట్ సంస్థల సంపన్నులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చి ప్రజాధనాన్ని లూటీ చేస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈనెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మికులు అత్యధికంగా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు, నైనారపు నాగేశ్వరరావు, గడిదేశి మోహన్ రావు, అల్లి సుధాకర్ ఆర్ శ్రీను సాంబయ్య ఎగ్గడి రవి. శ్రీను. కృష్ణ పాల్గొన్నారు

# టిడిపి మండల కమిటీ అధ్యక్షుడుగా కృష్ణారెడ్డి




**గార్ల, నవభూమి,మే 12:** తెలుగు దేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో గార్ల మండల కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులు ఎలమకంటి కృష్ణారెడ్డి, కత్తి సత్యం గౌడ్ లతో పాటు ఉపాధ్యక్షుడుగా బానోతు రాంజీ, కార్యనిర్వహణ కార్యదర్శులు నూతలపాటి ప్రభాకర్, జాస్తి రాజా, మేడేపల్లి దశరథ్, సహాయ కార్యదర్శులు వీరన్న, ఖాసీం బీ, కోశాధికారి గా సుంకర ఉపేందర్ లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలను తెలుగు దేశం పార్టీ ఎన్నికల పరిశీలకుడు ఎండీ ఇమామ్ సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సమావేశానికి ముందు స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకావిష్కరణ అనంతరం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అయా గ్రామాల్లోన్ని పార్టీ సభ్యులు, సానుభూతిపరులు పాల్గొన్నారు

# హామీ ఇచ్చేంత వరకు ఉద్యమం కొనసాగిస్తాం: సీపీఐ




**గార్ల, నవభూమి,మే 12:** గార్ల సమీపంలోని పాకాల ఏటిపై హైలేవల్ నిర్మాణం చేపట్టాడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ సిపిఐ పార్టీ పాకాల చెక్ డ్యాం పై చేపట్టిన నిరాహారదీక్షలు సోమవారం రెండోవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం హామీతో పాటు పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రతి వర్షా కాలంలో పాకాల ఏరు పొంగి ప్రవహిస్తుండటంతో ఏటిపై నిర్మించిన రోడ్ వే కం చెక్ డ్యాం మూడు నెలల పాటు నీటిలో మునిగి పోయి ఉండటంతో మూడు నెలల పాటు గార్ల, డోర్నకల్, మహబూబాబాద్, కురవి మండలాలకు చెందిన ప్రజలు రాకపోకలు సాగించలేక ప్రజలు నానావస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పరిశీలన జరిపి రాం పురం సమీపంలో హైలెవల్ వంతెన నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాగం రమేష్, ధూపాటి జనార్ధన్, సింగు రమేష్,దారావత్ వీరన్న, నాగేష్, మాగం లోకేష్, ఇరుగు వెంకటేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# జయగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఘనంగా జయంతి ఉత్సవాలు పాల్గొన్న ఎమ్మెల్యే , కార్పొరేటర్

**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి-** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జయగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆదివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హెూమం తోపాటు స్వామివారి కల్యాణం జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, తిరుమల తిరుపతి దేవస్థానం స్థానిక కమిటీ సభ్యులు రమణారెడ్డి, మేకల రాము యాదవ్, వెంకన్న, నర్సింగ్ రావు, కిట్టు, రామచెర్ల నర్సింగ్, మల్లేష్, రాజా, ఏపీ ప్రసాద్, సుధాకర్ , రాజేష్ ఆలయ అర్చకులు రఘు కిరణా చార్యులు పాల్గొన్నారు

# ప్రతి దరఖాస్తు పరిశీలించి పరిష్కరించండి

- అదనపు కలెక్టర్ వేణుగోపాల్
- భద్రాచలం అక్షర చిట్ ఫండ్ వాళ్లు డబ్బులు ఇవ్వడం లేదని ప్రజావాణిలో ఫిర్యాదు




**కొత్తగూడెం మే 12 నవభూమి ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ సంబంధిత అధికారులను సోమవారం ప్రజావాణి లో ఆదేశించారు.

**ప్రజావాణిలో కొన్ని ఫిర్యాదులు**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని గాజుల రాజాం బస్తీలో నివాసం ఉంటున్న ఆగుళ్ల మల్లేశం వీధి వ్యాపారం చేసుకుంటూ తన తన కుటుంబాన్ని పోషిస్తున్నానని,తాను ఒక వికలాంగుడు కావున దివ్యాంగుల కోటాలో తనకు వాహనం మంజూరు చేయాల్సిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి డబ్ల్యు ఓ అధికారికి ఎండార్స్ చేశారు.ములకలపల్లి మండలం చాపరాల పల్లి గ్రామం లో నివాసం ఉంటున్న బానోతు కొండమ్మ, బానోతు ప్రతాప్,బానోత్ లచ్చిరాం, బానోతు భరత్ కుమార్ అనువారు వారి తాతగారైన బానోత్ జగ్య (సన్నాఫ్) పరిత్య పేరుమీద సర్వేనెంబర్ 251 మరియు 258 లో 38 ఈ పట్టా భూమి ఇప్పటివరకు కోర్టు వారు ఇచ్చిన ఆర్డర్,మా ఆధీనంలో ఉండి మేము సాగు చేస్తున్నామని,భూమికి వారసులు కాకపోయినా వేరే వారి పేరు మీద పట్టా పాస్ పుస్తకం వచ్చి ఉన్నదని రైతుబంధు కూడా పొందుతున్నారని, కావున మా సమస్యను పరిష్కరించి తమ పేరు మీద పట్టా పాస్ బుక్ ఇప్పిస్తూ రైతుబంధు వర్తింప చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ములకలపల్లి తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు.కొత్తగూడెం క్రాస్ రోడ్ లో నివాసం ఉంటున్న వాయిలాల రాధిక (డాటర్ ఆఫ్) ఆనందరావు 2013 వ సంవత్సరంలో తన పైన యాసిడ్ దాడి వలన అంగవైకల్యం ఏర్పడిందని, జీవరాధారం లేని తనకు సొంత కాళ్ళ మీద నిలబడి కుటుంబాన్ని పోషించుకునేందుకుగాను బ్యాంకు ద్వారా రుణం మంజూరు చేసి వ్యాపారం చేసుకోవడానికి సహకరించాలని చేసిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఓ ఎస్ డి కి ఎండార్స్ చేశారు.భద్రాచలం అక్షర చిట్ ఫండ్, చిట్స్,డిపాజిట్లు చేసిన బాధితులు చిట్ ఫండ్‌లో పాట పాడిన వారికి డబ్బులు ఇవ్వకుండా అధిక వడ్డీ ఆశ చూపి వారితో డిపాజిట్ పేరుతో కోట్ల రూపాయలు సేకరించి,ఆ డబ్బులు ఇవ్వకుండా అక్షర చిట్ ఫండ్ కంపెనీలో పెట్టుబడుల రూపం తీసుకొని భూములు కొనుగోలు చేస్తున్నారని, కావున తమకు న్యాయం జరిగేలా చూసి తమ డబ్బులు తమకు ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఎస్పీకి ఎండార్స్ చేశారు. దమ్మపేట మండలం అక్కినేని పల్లి గ్రామంలో నివాసముంటున్న తుర్రం వెంకటేష్ (సన్నాఫ్) రాములు,చారు గుండ్ల ఉష భార్య దుర్గారావు నరదల నాగేశ్వరరావు సన్నాఫ్ వెంకటేష్ వారు అక్కినేపల్లి శివారు సర్వేనెంబర్ 625,626, 627 %ఆ% 712 లో 21.34 కుంటల భూమి ని 1973 వ సంవత్సరం నకు పూర్వం అప్పటి అటవీశాఖ అధికారులు తమ శాఖకు చెందిన భూమిలో కలుపుకున్నట్లు సూచన( 3) ద్వారా ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు.సదరు భూమిపై మాకు వారసత్వరీత్యా హక్కులు ఉన్నందున అటవీ శాఖ వారు కలుపుకున్న మా భూమికి బదులు ప్రభుత్వ / రెవెన్యూ భూమిని మాకు కేటాయించవలసిందిగా కోరుతూ సంబంధిత అధికారులకు దరఖాస్తు సమర్పించామని, దీనిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసినారని, కానీ మాకు ఇంతవరకు అటవీ శాఖ వారు తీసుకున్న భూమికి బదులు భూమిని కేటాయించలేదని కావున త్వరితగతన పరిష్కరించాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఈ సెక్షన్ సూపర్డెంట్ కు ఎండార్స్ చేశారు

# వరి ధాన్యం కొనుగోలులో సొసైటీపై ఆరోపణలు నిరాధారం

- పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల
- ఆరోపణలపై సోములుగూడెం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ తొలగింపు



**పాల్వంచ టౌన్ మే 12 నవభూమి ప్రతినిధి:** వరి ధాన్యం కొలుగోలులో పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ పై వస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని ముందస్తు చర్యగా సోములు గూడెం ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిని తొలగింపు చర్యలు చేపట్టామని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సొసైటీ కార్యాలయంలో సోమవారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ సొసైటీ ద్వారా ఐదు కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్నామని ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం మిల్లర్లకు పంపుతున్నామన్నారు. రైతులు విధిగా ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి తాలు లేకుండా,తేమ 17 శాతం ఎండబెట్టి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. నిబంధనల ప్రకారం వచ్చిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్నారు. కొనుగోలు విషయమై రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ఏ కొనుగోలు కేంద్రంలోనైనా నిబంధనలు అతిక్రమించినట్లయితే వారిపై చర్యలు తీసుకునేలా సొసైటీ పాలకవర్గ సభ్యులు పర్యవేక్షించాలన్నారు. ధాన్యం కొనుగోలు పై వచ్చిన ఆరోపణలకు సొసైటీ ఎలాంటి సంబంధం లేదని కొత్వాల అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు కనగల నారాయణరావు, చౌగాని పాపారావు, భూక్య కిషన్, సీతవో జి లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి లక్ష్మి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు

# 30 రోజుల్లో 310 మొబైల్ ఫోన్ల స్వాధీనం

- యజమానులకు అప్పగించిన పోలీసులు
- సైబరాబాద్ క్రైమ్ డీసీపీ ఎల్.సి. నాయక్

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 12:** సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో చోరీకి గురైన 310 మొబైల్ ఫోన్లను 30 రోజుల్లో పోలీసులు రికవరీ చేశారు. సైబరాబాద్ క్రైమ్ డిసిపి ఎల్.సి. నాయక్ పర్యవేక్షణలో సీసీఎస్, ఐటి సెల్, సోషల్ మీడియా బృందాలు మొబైల్ ఫోన్ రికవరీ 7వ దశను విజయవంతంగా పూర్తి చేశాయని పేర్కొన్నారు. గత 30 రోజుల్లో సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ ఉపయోగించి 310 దొంగిలించబడిన, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న రూ.95 లక్షల విలువైన ఫోన్‌లను సోమవారం సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో యజమానులకు అప్పగించారు. పోగొట్టుకున్న, దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో, అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో అందుబాటులో ఉన్న సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వెంటనే వివరాలు పొందుపరచాల్సిన ప్రాముఖ్యతను డిసిపి తెలియజేశారు.

## పెద్దమ్మగుడిలో వైభవంగా చండీ హోమం









**పాల్వంచ టౌన్ మే 12 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం - జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో పౌర్ణమిని పురస్కరించుకొని చండీ హోమం సోమవారం దేవస్థానం ఆవరణ లోయాగశాలలో నిర్వహించారు. ముందుగా మేల తాళాలతో, అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొని వచ్చి, మండపారాధన, గణపతి పూజలు నిర్వహించి అనంతరం చండీ హోమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ హోమంలో 17 మంది దంపతులు ఒక్కొక్కరు రూ 2516 రుసుము చెల్లించి చండీ హోమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు, వేద పండితులు చండీ హోమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదం అందజేశారు. ఈ చండీ హోమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్న ప్రసాదవితరణ గావించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలక మండల చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబా, పెండ్లి రామిరెడ్డి, భూక్య గిరి ప్రసాద్, చెవు గాని పాపారావు, చిలుకూరి శేఖర్ బాబు,సందుపట్ల రమ్య, శనిగారపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## రాజ్ భవన్‌లో మర్యాదపూర్వకంగా గవర్నర్‌ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 12-** రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా గవర్నర్‌ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.



# నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

- 6 వేల కోట్లతో యువతకు స్వయం ఉపాధి యూనిట్‌ల ఏర్పాటు
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- తిరుమలాయపాలెం మండలంలో పర్యటన
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**తిరుమలాయపాలెం నవభూమి మే 12-** నిరుపేదలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉండి, ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన సహాయం అందజేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసారు. తిరుమలాయపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని 64 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్ష 116 రూపాయల చొప్పున చెక్కులను, 57 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మొత్తం 18 లక్షల 65 రూపాయల విలువ గల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలిపేద ప్రజలకు అండగా ఉండేందుకు చిత్తశుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందని, ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల కష్టాలలో పాలు పంచుకోవాలని కళ్యాణలక్ష్మితో పాటు, ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేసిందని, ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ క్రింద గడచిన సంవత్సర కాలంలో 1056 కోట్లు విడుదల చేసిందని అన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. మే నెలాఖరు వరకు అర్హులకు రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపడతామని, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం కార్యక్రమం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 వేల మందికి చేయూత నిచ్చి రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల కోట్లు ఖర్చు చేసి సబ్సిడీ యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు.

అనంతరం గోపాయిగూడెంలో ఎస్.డి.ఎఫ్. నిధులు 13.50 లక్షలతో నిర్మించనున్న మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గది నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని, తరుగు పేరిట కటింగ్ చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. మేడిదపల్లి గ్రామం ఎస్.సి. కాలనీలో 16 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, తిమ్మక్కపేటలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, ఎర్రగడ్డ ఎస్.సి. కాలనీలో 30 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్రనీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గ్రామసహాయం నరేష్ రెడ్డి పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీలు, కొప్పుల అశోక్ బోడ మంగీలాల్ జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఏడిఏ సరిత, తిరుమలాయపాలెం ఎంపిడివో ఎస్ కె. సిలార్ సాహెబ్, ఇంచార్జ్ తహసీల్దార్ సుధీర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరుడు లాజర్ మొక్కపాటి నాగేశ్వరరావు చీమ లక్ష్మయ్య గంధసిరి ఉపేందర్ మెట్టు అనిల్ సుమన్ రెడ్డి రామ్ రెడ్డి ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









# నృత్య కళాకారులకు ప్రశంసా పత్రాలు

- గోల్డెన్ టెంపుల్‌లో పాల్వంచ విద్యార్థినుల నృత్య ప్రదర్శన



**పాల్వంచ టౌన్ మే 12 నవభూమి ప్రతినిధి:** తమిళనాడు రాష్ట్రంలోని శ్రీపురం (వెల్లూరు)లో గల గోల్డెన్ టెంపుల్ వారి నారాయినీ పీఠం సాంస్కృతిక వేదికపై పాల్వంచ శ్రీ సంతోషిని నాట్య నిలయం విద్యార్థినీలు చేసిన నృత్య ప్రదర్శన అలరిం చింది. డ్యాన్స్ టీచర్ రమాదేవి నేతృ త్వంలో 15 మంది నృత్య కళాకారులు ప్రహర్షిత, ప్రత్యూష ,యోషిత, ధాత్రి, యశశ్వీత ,వర్షిని, తన్మయ, లోకాక్షిత, కీర్తన, జశ్వీత ,మాన్విత, మీనాక్షి, చైత్రిక డాన్స్ టీచర్ రమా దేవి, సమత ఐదు నృత్యాలను ప్రదర్శించారు. సాంస్కృతిక కమిటీ విద్యా ర్థులను ప్రశంసించారు. నాట్యాచార్య దంపతులను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. చిన్నారులకు స్వామివారి ప్రసాదం, ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు కుటుంబ సభ్యులకు గోల్డెన్ టెంపుల్ లో ఉచిత దర్శనం, వసతి, భోజన ఏర్పాట్లు చేశారు. విద్యార్థుల ప్రదర్శన మంత్రముగ్ధులను చేసిందని కొనియాడారు



## నూతన తహశీల్దార్ని కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు

### ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటాను: తహసిల్దార్ వివేక్



**బూర్గంపాడు మే 12 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల తాసిల్దారుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వివేక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపాడు వెల్ఫేర్ సొసైటీ (రిజిస్ట్రేషన్ 198/24) సభ్యులు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి మండలంలో ఆయన మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రజలకు అన్ని రకాల సర్టిఫికెట్లు సత్వరమే అందించడానికి తమ వంతు కృషి చేస్తామని సిబ్బందికి సూచనలు చేసినట్టుగా ఆయన పేర్కొన్నారు. అనుమతులేనటువంటి ఇసుక మట్టి రవాణా చేస్తే తగిన చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. త్వరలో ప్రభుత్వం ఇచ్చే సూచనల ప్రకారంగా భూభారతి సమస్యలు కూడా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డొంకన చంద్రశేఖర్, ఎడారి రమేష్, సత్య వంశీ, ఉదయ్, బిట్ర సాయి బాబా, ఆదినారాయణ, బర్ల ప్రభాకర్, మురళి, ప్రసన్నకుమార్, ఆర్ ఐ నరసింహారావు పాల్గొన్నారు

## రోగులను కాపాడే దేవతలు నర్సులు



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 12:** లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక నర్సింగ్ వ్యవస్థాపకురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విభాగానికి చెందిన ఆచార్య అధర్ హబీబ్ సిద్ధిఖీ, అతిథులుగా డాక్టర్ బీసీ రామన్న సత్యసాయి సేవా సమితుల కన్వీనర్ డాక్టర్ బిసి రామన్న, సంఘ సేవకులు ఇ.దేవానంద్ యాదవ్ విచ్చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మానవులకు సేవ చేయడానికి భగవంతుడు కల్పించిన అవకాశమే వైద్య రంగం అని, దీనిలో ప్రధానమైనది నర్సింగ్ వృత్తి అని అన్నారు. రోగులకు వైద్యులు ఇచ్చే ఔషధాలు ఎంత ముఖ్యమో నర్సులు చేసే సేవకూడా అంతే ముఖ్యం అని అన్నారు. కనిపించే దేవుళ్ళు వైద్యులైతే, కాపాడే దేవతలు నర్సులు" అని కొనియాడారు. ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవగా భావించి రోగులపట్ల ప్రేమానురాగాలు చూపిస్తూ వివిధ ప్రభుత్వ వైద్యశాలలైన నిమ్స్, శేరిలింగంపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొండాపూర్ లోని రంగారెడ్డి జిల్లా ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రి, పటాన్ చెరు ఈఎస్ఐ ఆసుపత్రి, రామచంద్రాపురం, భెల్ జనరల్ ఆసుపత్రి, హాఫీజ్ పేట అర్బన్ హెల్త్ సెంటర్, ప్రభుత్వ బస్తీ దవాఖానలు, హెచ్సీయు హెల్త్ సెంటర్, సిజిహెచ్ఎస్, సరోజినీ దేవి కంటి ఆసుపత్రి, ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలలో సేవలందిస్తున్న 80 మంది నర్సులకు ఉత్తమ నర్సు పురస్కారాలను అందజేశారు. శాలువ, జ్ఞాపిక, పగడిలతో సత్కరించి అభినందించారు. ఇ.దేవానంద్ యాదవ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, అమ్మయ్య చౌదరి, బద్దం కొండల్ రెడ్డి, బాలరాజు, విజయలక్ష్మి, నాగమణి, జివి రావు, సత్యనారాయణ, ప్రేమ్ సింగ్, జిల్ మల్లేష్, ఖాదర్ మొయినుద్దీన్, శివరామి రెడ్డి, ఇమామ్, పాండు, సాల్మన్ రాజు, పాల్గొన్నారు.

## నేటి నుండి ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలు





**కొత్తగూడెం మే 12 నవభూమి జిల్లా బ్యూరో:** జిల్లాలోని ఉపాధ్యాయులకు నేటి నుండి ఈనెల 30వ తేదీ వరకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి తెలిపారు. శిక్షణా కేంద్రంలోని వసతులను సోమవారం జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్ లతో కలిసి పరిశీలంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 4159 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు విడతకు ఐదు రోజుల చొప్పున మూడు విడతలుగా జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ శిక్షణ కార్యక్రమం కొరకు రిసోర్స్ పర్సనల్గా 48 మంది ఉపాధ్యాయులు ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందారని, వీరి ద్వారా జిల్లాలోని స్కూల్ అసిస్టెంట్లు అందరికీ జిల్లా కేంద్రంలోనూ, ప్రాథమిక ఉపాధ్యాయులకు మండల స్థాయిలోనూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ శిక్షణ కొరకు జిల్లాస్థాయిలో మొత్తం 10 కేంద్రాలను, ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు ప్రతి మండల కేంద్రంలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి జిల్లా స్థాయి శిక్షణ కేంద్రం లకు ఇన్చార్జిలుగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను నియమించామని, మండల స్థాయి శిక్షణ కార్యక్రమాలకు ఆయా మండలాల మండల విద్యాధికారులు ఇన్చార్జిలుగా వ్యవహరిస్తారని అన్నారు. శిక్షణా కార్యక్రమానికి వచ్చే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజన వసతి కూడా కల్పించామని, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల లోపే కేంద్రాలకు చేరుకోవాలని, సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణా కార్యక్రమం కొనసాగుతుందని డీఈవో అన్నారు. ఈసారి శిక్షణా కార్యక్రమాలలో ప్రత్యేకంగా ఆన్లైన్ ద్వారా హాజరు నమోదు చేయనున్నామని, శిక్షణా కేంద్రాలను జియో టాకింగ్ ద్వారా యాప్ కు అనుసంధానించటం వల్ల ఉపాధ్యాయులు ఆ శిక్షణా కేంద్రంలో ఉండి యాప్ ను ఓపెన్ చేస్తే మాత్రమే హాజరు నమోదు అవుతుందని, లేనిచో హాజరు నమోదు కాదని, అదేవిధంగా శిక్షణకు ఉదయం హాజరైన సమయము, సాయంత్రం శిక్షణ ముగిసిన తర్వాత బయటకు వెళ్లిన సమయం కూడా యాప్ లో నమోదు చేయబడుతుందని డీఈవో తెలిపారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ సకాలంలో శిక్షణకు హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. శిక్షణా కేంద్రం పరిశీలనలో డీఈవో వెంట నాగరాజ శేఖర్, సైదులు, సతీష్ తదితరులు ఉన్నారు

## ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత అన్ని రంగాల్లో ముందుండాలి

- ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను
- గుండాల పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు
- ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు డీఎస్పి చంద్రభాను

**గుండాల మే 12 నవభూమి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా గుండాలలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ సోమవారం ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు డిఎస్పి ఎన్.చంద్రబాను హాజరయ్యారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్లో గుండాల, ఆళ్లపల్లి, కొమరారం పోలీస్ స్టేషన్ల పరిధిలోని మొత్తం 40 జట్లు పాల్గొన్నాయి. ఈ 40 జట్లలో ఫైనల్ కు దామరతోగు - చిన్న వెంకటాపురం జట్లు చేరుకున్నాయి. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఫైనల్ మ్యాచ్ నందు రెండు జట్లు హెూరాహెూరీగా పోరాడినాయి. రెండు జట్లలో దామతోగు జట్టు విజేతగా నిలిచింది. మొదటి స్థానంలో నిలిచిన దామరతోగుకు జట్టుకు బహుమతిగా 15 వేల రూపాయలు, షీల్డ్ అందజేయడం జరిగింది. చిన్న వెంకటాపురం జట్టుకు ద్వితీయ బహుమతిగా 10 వేల రూపాయలు, షీల్డ్ అందజేయడం జరిగింది. మామకన్ను జట్టుకు తృతీయ బహుమతిగా ఆరు వేల రూపాయలు, షీల్డ్ ను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఇల్లందు డిఎస్పి చంద్రబాను మాట్లాడుతూ ఏజెన్సీ యువత చెడు మార్గాల జోలికి పోకుండా చదువు, క్రీడలపై దృష్టి పెట్టాలని అన్నారు. అసాంఘిక శక్తులకు సహకరించవద్దని కోరారు. ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధి చెందాలని పోలీసు వారు తమ వంతు భాద్యతగా క్రీడా పోటీలు, మెడికల్ క్యాంపులు, రోడ్డులు, కమ్యూనిటీ హాళ్లు, క్రీడాస్థలాల ఏర్పాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించిన గుండాల సీఐ రవీందర్, యస్ఐ రవూఫ్, గుండాల సిబ్బందిని అభినందించారు.







